RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 103 పేజీలు - 08 బుధవారం 11 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక




## ఇంధన ధరలు దిగి వస్తాయి

త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది

ట్రంప్ సంచలన ప్రకటన

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

● హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు ● వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 10:** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు మిగతా2లో...




## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 10:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మిగతా2లో...

## ఇండిగో సీఈవో రాజీనామా..

ఎండీకి అదనపు బాధ్యతలు అప్పగింత..!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 10:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ రాజీనామా చేశారు. నిరుడు డిసెంబర్‌లో ఇండిగో చరిత్రలోనే తీవ్రమైన సంక్షోభం సమయంలో విమర్శల పాలైన ఆయన మిగతా2లో...

## దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం - కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 10:** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ మిగతా2లో...

## మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

- ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 10:** స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫొటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..




## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

**తొలి అక్షరం/కోల్‌కతా,మార్చి 10:** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా మిగతా2లో...

## 12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ


● ప్రజాపాలనపై ప్రతినిధులకు అవగాహన ● జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలి కాన్ఫరెన్స్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 10:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహిoచే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా మిగతా2లో...

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు
- రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి
- రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు
- కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 10:** ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతా2లో...

## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు ● త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం ● అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ● యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు ● వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు ● మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 10:** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష మిగతా2లో...

# దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి,

దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.


# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.


# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

**తొలి అక్షరం/వాషింగ్టన్,మార్చి 10:** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# ఇండిగో సీఈవో రాజీనామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టకేలకు సీఈఓ బాధ్యతల నుంచి మంగళవారం వైదొలిగారు. పీటర్ తప్పుకున్నందున తదుపరి సీఈవో ఎవరు? అనే ప్రశ్న ఎదురవ్వకుండా చూసుకుంది యాజమాన్యం.ఇండిగో సంక్షోభం సమయంలో తీవ్ర విమర్శల పాలైన సీఈవో పీటర్ అల్బెర్స్ మూడు నెలల తర్వాత రాజీనామా చేశారు. ఇప్పటికిప్పుడు కొత్తవారిని నియమించకుండా.. తాత్కాలిక సీఈవోగా రాహుల్ భాటియా కొనసాగుతారని ఇండిగో తెలిపింది. ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న భాటియా కొన్ని రోజులు తమ కంపెనీ వ్యవహారాలను చూసుకుంటారని సంస్థ పేర్కొంది. **2,507 విమానాలను రద్దు** నిరుడు డిసెంబర్ ప్రారంభంలో ఇండిగో సంస్థ తీవ్రమైన సంక్షోభాన్ని చవిచూసింది. విమాన విధుల సమయ పరిమితి(ఎఫ్‌డీటీఎల్) ఆచరణలో సంస్థ సన్నద్ధతలోపంతోనే సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకూ.. మూడు రోజుల వ్యవధిలోనే 2,507 విమానాలను రద్దు చేశారు. ఫలితంగా పలు విమానాశ్రయాల్లో 3 లక్షలకు మందికిపైగా ప్రయాణికులు పడిగాపులు కాస్తూ తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఇండిగో సంక్షోభంపై కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. సీఈఓగా పీటర్ ఎల్బెర్స్ విఫలమయ్యారని మీడియా కథనాలు ఆయనపై దుమ్మెత్తిపోశాయి. దాంతో.. ఆయన వీడియో మెసేజ్‌తో ప్రయాణికులకు క్షమాపణలు తెలిపారు.

# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# 12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎ÷-లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ÷ళ్లై క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు.

## విద్యా భారతి విద్యాలయంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**





**తొలి అక్షరం/పర్వతగిరి మార్చి 10:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింతన నెక్కొండ గ్రామంలో విజ్ఞాన భారతి విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా ఎర్రబాక వివేక్, ఎంఈఓ గా సంఘి చందు, ప్రధానోపాధ్యాయులుగా దొనికెన వర్షిత్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అభివృద్ధి పనులు

**• చెరువు ముందు తండా సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీనివాస్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలము చెరువు ముందరి తండ గ్రామ పంచాయతి పరిధి గాంగ్యా తండాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. ఇందులో భాగంగా చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను,ఉపసర్పంచ్ మూడు మంగమ్మ - రాజేందర్ , కార్యదర్శి సురేష్, బానోతు శ్రీకాంత్, వెంకన్న, గణేష్, ఆంగోతు వేణు, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో అభివృద్ధి పనులు

**- స్మశాన వాటిక అభివృద్ధి పనులు**

**-బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**

**- ఉప సర్పంచ్ ఎర్ర సుజాత -రాజు**



**తొలి అక్షరం/నెక్కొండ 10:** వరంగల్ జిల్లా కొండ మండల పరిధిలోని బంజరు పల్లి గ్రామ పరిధిలోనే వైకుంఠధామమును పరిశీలించడం జరిగింది. భాగంగా స్మశాన వాటికలోని గదులు మరియు మోటారు పైపులైన్లు మరియు కరెంటు మొదలవు వాటిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు,శంకర్ లాల్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ పెదగాని కళావతి సోమయ్య గౌడ్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 10:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన గౌడ సామాజికవర్గ కౌన్సిలర్ పెదగాని కళావతి సోమయ్య గౌడ్ ని మంగళవారం గోపా జిల్లా కమిటీ మరియు స్థానిక గౌడ సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కళావతి సోమయ్య గౌడ్ కి శాలువా కప్పి, మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సామాజికంగా, రాజకీయంగా గౌడ వర్గ ప్రతినిధులు ఎదగడం హర్షణీయమని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె ముందుంటారని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బుర్ర గోవర్ధన్ గౌడ్, రాష్ట్ర నాయకులు చీకటి శ్రీనివాస్ గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్,అలాగే గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం అధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్, సలహాదారులు మొడం వెంకన్న గౌడ్, శీలం లింగన్న గౌడ్, కౌండిన్య పర్వస్ సంఘం సెక్రెటరీ కుంభ మహేష్ గౌడ్, ట్రెజరర్ రావుల శోభన్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**• కంటాయపాలెం సర్పంచ్ రాగి సంగీతా జగదీశ్వరా చారి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 10:** ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని కంటాయపాలెం సర్పంచ్ రాగి సంగీతా జగదీశ్వరా చారి పిలుపు నిచ్చారు. మండలంలోని కంటాయపాలెం గ్రామపంచాయతీలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ, ఈజీఎస్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్థానికులకు సర్పంచ్ స్టీల్ వాటర్ బాటిల్ లు అందించారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. పలు విభాగాల్లో మహిళలు నైపుణ్యాలను ప్రదర్శించడంతోపాటు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించే స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. అదేస్థాయిలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి స్థానికులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరెడ్ల జితేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఏఈఓ ఆమని, స్థానికులు పస్తం కృష్ణ, దేగ ఉదయ్ కుమార్, బొల్లికొండ అశోక్, బానోతు రవి, యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసి వేతనాల కోసం గ్రామ పంచాయతీ కార్మికుల వినతి

**• నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన • డిమాండ్లు పరిష్కరించకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చలో హైదరాబాద్‌కు పిలుపు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 10:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు (ఎంపీడబ్ల్యూ) తమ సమస్యల పరిష్కారం కోసం మండల అభివృద్ధి అధికారి జే. క్రాంతి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. మండలంలోని ఎంపీడబ్ల్యూ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన పాత జీఓ విధానం ప్రకారం సర్పంచ్‌లతో మాట్లాడి, కార్యదర్శుల ద్వారా నోటిఫై చేసి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఈ సందర్భంగా కార్మికులు తమ డిమాండ్లను వివరించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు కనీస వేతనంగా నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ట్రాక్టర్‌లకు బీమా చేయించాలని, అన్ని కార్మికులకు బీమా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు రూ. 10 లక్షల బీమా కల్పించాలని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబానికి జీవనోపాధి కోసం ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 13, 12 తేదీల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని, 17వ తేదీన నిర్వహించే “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, తాత్కాలిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తాత్కాలిక కమిటీ అధ్యక్షునిగా అల్లం సురేష్, కార్యదర్శిగా బోడ బాలాజీ, ఉపాధ్యక్షునిగా గుండా రమేష్, సహాయ కార్యదర్శిగా ఠాగూర్ దేవయ్యలను నియమించినట్లు ప్రకటించారు.



## మహిళలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

**• తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 10:** మహిళలు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి,ఎస్సై రజిత రెడ్డి, మహిళా సిబ్బంది ఎం. ఆమని లను సన్మానించి పండ్లు, బహుమతులు,రోహిత్ పిల్లల హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిస్టర్స్ కవిత, నవ్య,ఆమని,ఇద్దరు ఆయా వర్కర్స్ లక్ష్మి,ఉమ లను సన్మానించి చీరలను బహుమతిగా అందించి, హాస్పిటల్ కు వచ్చిన మహిళలందరికీ పండ్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. సేవా కార్యక్రమాలలో మహిళలు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్,క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక పస్తులు ఉంటున్న పంచాయతీ కార్మికులు: ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

**• నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలి**

**• డిమాండ్లు నెరవేర్చకుంటే 17న చలో హైదరాబాద్: యూనియన్ హెచ్చరిక**




**తొలి అక్షరం/ఇనుగుర్తి, మార్చి 10:**మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు (ఎంపీడబ్ల్యూ ) గత నాలుగు నెలల నుండి వేతనాలు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబాలు గడవక పస్తులు ఉంటున్నారని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఇనుగుర్తి ఎంపీడీవో పార్థసారథిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన పాత జీఓ పద్ధతి విధానంలోనే, సర్పంచులతో మాట్లాడి సెక్రటరీల ద్వారా నోటిఫైడ్ రాపించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే ఇప్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అందరికీ ఈఎస్ఐ ( ఈఎస్ఐ ), పీఎఫ్ ( పిఎఫ్ ) సౌకర్యంతో పాటు ప్రభుత్వమే 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. పనిలో ఉన్న ట్రాక్టర్లకు సైతం ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. విధి నిర్వహణలో కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు తక్షణమే 20 వేల రూపాయలు అందజేయాలని, చనిపోయిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి ఉంటుందని, అలాగే 17వ తేదీన నిర్వహించే ‘చలో హైదరాబాద్‘ కార్యక్రమాన్ని కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, మాజీ అధ్యక్షుడు బోళ్ల రాములు, దర్శనం రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మరో అడుగు తారా సింగ్ బావి తండాలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన

**• ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభం**

**• బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ భూదానంతో నిర్మాణానికి శ్రీకారం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ , మార్చి 10:**నెల్లికుదురు మండలంలోని తారా సింగ్ బావి (హనుమాన్ నగర్ తండా) గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, సర్పంచ్ గుగులోతు అశోక్ మరియు బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ బి. రామకృష్ణ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ సుమారు 5 గుంటల భూమిని భూదానంగా అందించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం భూమిని దానం చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. గ్రామ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ భూమిపై నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవనం ద్వారా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సంక్కినేని సాంబరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో సంక్కినేని సంభారాజు మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివ్వాళ్లు అర్పించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు నెక్కొండ ఉప సర్పంచ్ & యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం శ్రావణి ప్రశాంత్ గరికపాటి కృష్ణారావు వార్డు సభ్యులు రామారపు శిరీష రాము, మోటశీ మౌనిక కృష్ణంరాజు,యాట శ్రావణి వినీత్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దుర్గాల అశోక్ ,సంఘని వెంకన్న,రవి, పనికర గ్రామ సర్పంచ్ కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో గ్రామ సభ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా డ్రగ్స్ పైన సోషల్ మాస్ అవేర్నస్ పోగ్రామ్ కండక్ట్ చేయడం జరిగిందిఈ కార్యక్రమం లో సి ఐ శ్రీనివాస్ సార్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు గ్రామ కార్యదర్శి మధు సార్ వార్డు సభ్యులు చీకటి వెంకన్న ఆకుల ఉప్పలయ్య గారు కోలా రజిత, ఇడంపాక లక్ష్మి గారు బంగారు రాజు, కోరుకొండ అలివేణి,తాత హైమ, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘం డ్వాక్రా మహిళలు మరియు ఇతర గ్రామస్థాయి ఆల్ ప్రభుత్వ లైన్ డిపార్ట్మెంట్ వారు మాజీ సర్పంచ్ లు ఎంపిటీసీలు వార్డు మెంబర్ లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువ జన సంఘశీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన బొద్దిరెడ్డి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాజ్యసభకు ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అనంతరం మాట్లాడుతూ....ఆత్మీయులు,మృదుస్వభావి,చిన్న వారు పెద్దవారు అనే భావన లేకుండ అందరినీ కలుపుకొని ముందుకు సాగే వ్యక్తిత్వం వికాసం కలిగిన ప్రముఖ వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు,స్నేహానికి ప్రతిబింబం వేం నరేందర్‌రెడ్డి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలకు,పార్టీకి,ప్రభుత్వానికి మధ్య ప్రధాన వారధిగా నిలిచిన వేం నరేంద్ర రెడ్డిని రాజ్యసభకు ఎంపిక చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఆత్మీయ సోదరులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ యం,యల్,సి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.వేం నరేంద్ర రెడ్డి ఎంపికతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరాలని,ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో సమర్థంగా ప్రతిబింబించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు.



## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు

**● నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఏం నరేందర్ రెడ్డి గారికి నేతృత్వంలో, శ్రీ భూంపల్లి దేవేందర్ రావు మరియు శ్రీ చల్లా శ్రీపాల్ రెడ్డి కలిసి, రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన పెద్దలు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మీ నాయకత్వంలో తెలంగాణ గళం రాజ్యసభలో బలంగా వినిపించాలని, మీ రాజకీయ ప్రస్థానం మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.శుభాకాంక్షలతో: చల్లా శ్రీపాల్ రెడ్డి(తెలంగాణ కాంగ్రెస్ పార్టీ).

## ఆ భూములు వారివే అంటూ ఎమ్మార్వో,ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన భూ కనుగోలుదారులు

**● వారికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ సూర్య నాయక్**





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 167, 168,170,171, 172,176,లో గల భూములను గత రెండు వందల సంవత్సరాల క్రితమే బాదావత్ సూర్య తండ్రి రాము, బానోతు వీరన్న తండ్రి వాగ్య, బానోతు భీమన్న తండ్రి రత్న, బారోతు ఠాగూర్ తండ్రీ రెడ్యా, దాదాపు 30 ఎకరాల భూమిని వీరి తాత ముత్తాతలు సాయిబాబు రావు తాత ముత్తాతల నుండి కొనుగోలు చేశారు. మరికొంతమంది ఇవే సర్వే నెంబర్లకు చెందిన భూములను పట్టాదార్ పాసు పుస్తకం చేయించు కున్నారు. మరి కొంతమంది సాదా బైనమా అప్లై చేసుకొగా వాటిని సాయిబాబు రావు అడ్డుపడుతున్నారని బాదావత్ సూర్యా నాయక్ సర్పంచ్ తో పాటు కను గోలుదారులు తెలియజేశారు.ఇప్పటికీ ఆ భూములను మేమే సాగు చేస్తున్నాము అని భూకనుగోలు దారులు తమ గోడును నెక్కొండ మండల తహసిల్దార్ రాజ్ కుమార్ కు నర్సంపేట ఆర్డిఓ అరుణ కుమారి లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ అనుచిత కార్యక్రమానికి పాల్పడుతున్న సాయిబాబు రావు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే మా భూములను మాపై పట్టా పాస్ బుక్ చేయించాలని అధికారులను కోరడం జరిగింది.

## పాఠశాలకు రాని ప్రధానోపాధ్యాయులు

**● సారూ జరా మా స్కూల్ దిక్కు చూడు.**

**● హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ వెంటనే సస్పెండ్ చేయాలి**

**● ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ డిమాండ్**



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి10:** విట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి రవికుమార్ హెచ్ఎం అసలు స్కూలుకే రావడం లేదని విద్యార్థులు మంగళవారం స్కూలుకు తాళం వేసి సర్పంచ్ ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందిస్తూ పరీక్షలలో ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడిమని చదివించాల్సిన టీచరు అసలు విద్యార్థులకు పాఠాలే బోధించకపోవడం చాలా బాధాకరం... మరియు విద్యార్థులకు రావాల్సినటువంటి స్నాక్స్ కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులను చదివించడానికి తల్లిదండ్రులు ఎందుకు ఆలోచిస్తున్నారో ఈ ఒక్క సంఘటనను బట్టి మనకు అర్థమవుతోంది.... హెచ్ఎం రవికుమార్ అసలు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పాఠాలు చెప్పడం ఆపేసి ఫోన్ లోపలే మునిగి తేలుతూ ఉంటాడని విద్యార్థులు వాపోతున్నారు..కావున, రవికుమార్ పై ఉన్నత విద్యాధికారి విచారణ జరిపి సస్పెండ్ చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, బన్నీ, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 10:** రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పెట్రోల్ పంపులలో మంటలు చెలరేగినప్పుడు వాటర్ కాకుండా ఇసుక,కార్బన్ డై ఆక్సైడ్,ఫోమ్ ద్వారా అదుపుచేస్తారన్నారు.భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెలువడే దట్టమైన పొగ కారణంగా ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ సమయంలో చేతి రుమాలు మన ముఖానికి చుట్టుకొని నేలపై ప్రాకుతూ ప్రమాదం నుండి భయపడాలని సూచించారు.ఫైర్ ఇంజన్ లో వాటర్ ఫిల్లింగ్ ఇతర ఉపకరణాలు ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.భీకు,డ్రైవర్ కాశీరాం,ఫైర్ ఫైటర్స్ జే.వెంకటేశ్వర్లు,సిచ్.మధు,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ లను మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత,పరిశుభ్రత,మెనూ అమలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వంటగదుల పరిశుభ్రత, భోజన పదార్థాల నాణ్యత,నిల్వ విధానం వంటి అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా, నాణ్యతతో వండుతున్నారా వంటి విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావాలని,ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు రామారపు శిరీష రాము,మోటశీ మౌనిక కృష్ణంరాజు,ముద్దరబోయిన శ్రీకాంత్, మహ్మద్ అమీర్,చల్ల విష్ణు రెడ్డి,చొప్పరి జ్యోతి, భూక్యా రవి, కందీక ఉమా,కక్కెర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బిస్కెట్... చిరస్మరణీయమైన బంధం!

**● ఏళ్ల తర్వాత కూడా పోలీస్ అధికారిని గుర్తుపట్టిన విశ్వాసమైన శునకం**

**● కరోనా కాలంలో వేసిన నాలుగు బిస్కెట్లు.. మూగజీవి గుండెల్లో చిరస్థాయిగా ● ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన పోలీస్ అధికారి వెంకన్నకు అపూర్వ అనుభవం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 10:** మనుషుల్లో రోజురోజుకూ మానవత్వం తగ్గిపోతున్న ఈ కాలంలో, మూగజీవాల విశ్వాసం మాత్రం మనసులను కదిలించే సంఘటనగా నిలుస్తోంది. చేసిన చిన్న సహాయాన్ని కూడా జీవితాంతం గుర్తుంచుకునే గుణం జంతువులకే ఉంటుందని మరోసారి నిరూపించిన సంఘటన నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చోటుచేసుకుంది.ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన పోలీస్ అధికారి వెంకన్న గతంలో నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో, స్టేషన్ సమీపంలో తల్లి లేని ఒక అనాథ కుక్క పిల్లను గమనించారు. ఆకలితో అలమటిస్తున్న ఆ మూగజీవిని చూసి చలించిన ఆయన, తన వద్ద ఉన్న నాలుగు బిస్కెట్ ముక్కలను వేసి దాని ఆకలి తీర్చారు. ఆ చిన్న సహాయం ఆ కుక్క గుండెల్లో ఒక ప్రత్యేకమైన బంధాన్ని సృష్టించింది.కాలక్రమేణా వెంకన్నకు బదిలీ కావడంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ కుక్క మాత్రం తనకు అన్నం పెట్టిన 'అన్నదాత'ను మరచిపోలేదు. తాజాగా వ్యక్తిగత పనిమీద కోర్టు డ్యూటీకి వెళ్లి తిరిగి వస్తూ, తన తోటలో నాటుకోళ్ల రక్షణ కోసం ఒక కుక్కను తీసుకెళ్లాలని భావించిన వెంకన్న, దాని కోసం బెల్టు కూడా కొనుగోలు చేసి వెతుకుతుండగా ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది.నెల్లికుదురు పోలీస్ స్టేషన్ సమీపానికి చేరుకోగానే, ఎక్కడో ఉన్న ఆ కుక్క ఒక్కసారిగా ఆయన ముందుకు వచ్చి తోక ఊపుతూ దగ్గరికి చేరింది. ఎన్నేళ్లు గడిచినా తనకు బిస్కెట్ పెట్టిన వ్యక్తిని గుర్తుపట్టి, ఆనందంగా ఆయన వెంటే తిరిగింది. వెంకన్న 'కార్ ఎక్కు' అని చెప్పగానే ఏమాత్రం ఆలోచించకుండా గంతులేస్తూ కారు ఎక్కింది.ఆ కుక్క చూపించిన విశ్వాసాన్ని చూసి వెంకన్న భావోద్వేగానికి లోనయ్యారు. అవసరం తీరాక మనుషులను మరిచిపోయే ఈ సమాజంలో, చిన్న సహాయాన్ని కూడా జీవితాంతం గుర్తుంచుకునే మూగజీవాల విశ్వాసం అందరినీ ఆలోచింపజేస్తోంది. తోటి మనుషులను గౌరవించాలని, జంతువులను ప్రేమించాలని వెంకన్న ఈ ఘటన ద్వారా సందేశం ఇచ్చారు.

## "ఎమ్మెల్యేను అంకుల్ అనొచ్చా..?" మహబూబాబాద్ మున్సిపల్ సభలో వేడి రాజకీయం

**● ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్‌ను "అంకుల్" అని సంబోధించిన బీఆర్ఎస్ కౌన్సిలర్ తేజస్విని ● కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం సభలో రచ్చ, కొంతసేపు సమావేశం రసాభాస**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 10:** మహబూబాబాద్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం మంగళవారం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ తేజస్విని, మాట్లాడుతున్న సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్‌ను "అంకుల్" అంటూ సంబోధించడం సభలో తీవ్ర చర్చకు దారి తీసింది.ఈ వ్యాఖ్యపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు వెంటనే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల సభలో ఎమ్మెల్యేను ఇలా వ్యక్తిగతంగా "అంకుల్" అని పిలవడం తగదని, ఏదైనా సంబంధం ఉంటే బయట మాట్లాడుకోవాలని మండిపడ్డారు. సభలో అలాంటి సంబోధనలు సరైనవి కావని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనికి ప్రతిస్పందించిన కౌన్సిలర్ తేజస్విని, తాను ఎలాంటి తప్పు మాట్లాడలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను గౌరవంతోనే అలా సంబోధించానని ఆమె వాదించారు. ఈ సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా ఆమెకు మద్దతుగా నిలవడంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం చెలరేగింది.సభ్యుల అరుపులు, వాగ్వాదాలతో కొంతసేపు సమావేశం గందరగోళంగా మారింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా సిపిఐ పార్టీకి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేసి కూర్చోబెట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.అయితే ఒక చిన్న "అంకుల్" సంబోధనే మున్సిపల్ సభలో రాజకీయ వేడిని రగిలించి మహబూబాబాద్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగు పై అవగాహన శిక్షణ

**చంద్రుగొండ గ్రామ సర్పంచ్ భక్కి కవిత- అశోక్.**

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామ రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో కూరగాయల సాగు, నీటి మరియు ఎరువుల సమర్థ వినియోగం, కలుపు నియంత్రణ మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ ఉద్యాన అధికారి తరుణ్ అధ్యక్షత వహించారు. మల్యాల ఉద్యాన పరిశోధన కేంద్రం (హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ ) ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనంగా ఫీల్డ్ ఆఫీసర్ వినోద్, చంద్రుగొండ గ్రామ సర్పంచ్ భక్కి కవిత, వార్డు సభ్యుడు అనిల్, శేఖర్ ఇతర వార్డు సభ్యులు మరియు గ్రామానికి చెందిన అనేక మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నెక్కొండ ఉద్యాన అధికారి తరుణ్ కూరగాయల సాగులో రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతుల గురించి సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా నీటి నిర్వహణలో డ్రిప్ ఇరిగేషన్ వంటి పద్ధతులు ఉపయోగించడం ద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు మొక్కలకు అవసరమైనంత నీరు సమర్థంగా అందుతుందని తెలిపారు. ఎరువుల వినియోగంలో మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వాడడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందని మరియు మట్టి సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కలుపు నియంత్రణ విషయంలో ప్రారంభ దశలోనే కలుపు మొక్కలను నియంత్రించడం చాలా ముఖ్యమని, ముఖ్యంగా పంట 2 నుండి 4 ఆకు దశలో ఉండగా కలుపు నివారణ చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. బ్రాడ్ లీఫ్ మరియు న్యారో లీఫ్ కలుపు మొక్కలను గుర్తించి తగిన విధంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం



అమలు చేస్తున్న వివిధ ఉద్యాన పథకాల గురించి కూడా ఆయన వివరించారు. (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్) హెచ్ఐడిహెచ్ పథకం ద్వారా తోటల స్థాపన, షేడ్ నెట్ హౌస్, నర్సరీలు మరియు ఇతర ఉద్యాన కార్యకలాపాలకు సబ్సిడీలు అందుతున్నాయని తెలిపారు. (రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ) ఆర్కె వి వై పథకం ద్వారా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతలు మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి సహాయం అందుతుందని చెప్పారు. ఆర్కె వి వై,పిడిఎంసీ, ఎం ఐ పి , పథకం ద్వారా మైక్రో ఇరిగేషన్ పద్ధతులైన డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వ్యవస్థలపై రైతులకు సబ్సిడీ అందుతుందని తెలిపారు. అలాగే నేషనల్ మిషన్ ఆన్ ఐడి ఆయిల్స్ ఆయిల్ ఫార్మ్ ఎన్ఎంఈవో ఓ పి. పథకం ద్వారా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు ఆర్థిక మరియు సాంకేతిక సహాయం అందుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్యాల ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. ప్రశాంత్ గారు కూరగాయల సాగులో కొత్త సాంకేతిక పద్ధతులు మరియు అభివృద్ధి చెందుతున్న ఆధునిక పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అధిక దిగుబడిని అందించే విత్తన రకాలు, సమగ్ర పురుగు మరియు వ్యాధి నియంత్రణ పద్ధతులు, మరియు ఆధునిక సాగు విధానాల గురించి అవగాహన కల్పించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ ( క్రాప్ వెరిఫికేషన్ ) చేపట్టడం ద్వారా ఆదాయాన్ని




పెంచుకోవచ్చని సూచించారు. అలాగే కూరగాయల సాగులో అధికంగా వాడుతున్న కొన్ని ప్రమాదకర రసాయనాల వల్ల కలిగే నష్టాల గురించి కూడా ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా జంపు బ్లూ ముంబా పార్క్యాట్ , వంటి రసాయనాల అధిక వినియోగం పంటలకు, మట్టికి మరియు మానవ ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. రైతులు శాస్త్రీయంగా సిఫారసు చేసిన మందులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో కూరగాయల సాగు చేయడం వల్ల మట్టి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించవచ్చని తెలిపారు. రైతులు సమూహాలుగా ఏర్పడి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసుకుంటే మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు మంచి ధరలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. చంద్రుగొండ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. గ్రామ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉద్యాన పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని కూరగాయల సాగును విస్తరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చంద్రుగొండ గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు. ఉద్యాన శాఖ భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పై మార్గదర్శకత్వం అందిస్తుందని అధికారులు తెలిపారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలని 16నుండి సిపిఎం నిరవధిక నిరహార దీక్షలు

**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 10:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో 40 కోట్ల రూపాయల కేటాయించి నూతన భవనం నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి జరిగే నిరవధిక నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక రావనపేట రహదారి బంగ్లాలో నిరాహార దీక్షల కరపత్రాన్ని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి పరిసర మండల గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తూ నేడు సమస్యల వలయంలో ఉన్నదని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రులని ఆశ్రయించాల్సి వస్తుందని. రోజుకు 400 మంది అవుట్ పేషెంట్లు వస్తున్న కనీసం రోగులకు తగ్గ డాక్టర్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల



దృష్టికి తీసుకెళ్లిన, ప్రజలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. ఎన్నికల అప్పుడు ప్రజలను మాయమాటలు చెప్పి మధ్య పెట్టడం తప్ప అడుగు ముందుకు పడడం లేదని. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ 30 పడకలకే పరిమితమైందని అన్నారు. వెంటనే బడ్జెట్ సమావేశల్లో వంద పడకల ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించాలని లేని పక్షంలో మండల వ్యాప్త ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి,ఏంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు,గన్నేబోయిన విజయభాస్కర్, ఎండీ రషీద్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఆవనగంటి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, పల్లె సత్యం,మేడి గణేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు,పెండెం భ్రహ్మయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌కు గొప్ప చరిత్ర ఉంది.

**రాణీ రుద్రమదేవి,సమ్మక్క సారక్క వారసులం మనం..**

**చట్ట వ్యతిరేకమైన పనులు చెయ్యద్దు**

**మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి**

**ఆరోగ్యకరమైన,ఉజ్వలమైన భవిష్యత్ నిర్మిచ్చుకుందాం**

**నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్ నివారణ పై అవగాహనా కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గిరిధర్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ మాస్టర్ జీ పీజీ అండ్ డిగ్రీ కాలేజీ లోనార్కోటిక్స్ మరియు డ్రగ్స్ నివారణ పై అవగాహనా కార్యక్రమంను నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్ సిఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్ ప్రత్యేక అధికారి,ఈగల్ టీం ఎస్పీ గిరిధర్ ఐ పి ఎస్ హాజరయ్యారు. హనుమకొండ ఏసీపీ నరసింహులు,ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులు, మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్, మాజీ కూడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ ప్రత్యేక అధికారి గిరిధర్ మాట్లాడుతూ...2007 నుండి వరంగల్ తో నాకు సంబంధం ఉందన్నారు. వరంగల్ సెంట్రల్ జైల్లో డిప్యూటీ జైలర్ గా 2 సంవత్సరాలు పని చేశానని మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యకరమైన,ఉజ్వలమైన భవిష్యత్ నిర్మిచ్చుకుందాం,హెల్మెట్ లేకుండ డ్రైవ్ చేయడం,త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి అన్ని కూడా చట్ట వ్యతిరేకమైన పనులు కిందికి వస్తాయి. మరణం వచ్చిన కానీ బయపడకుండా గుండె దైర్యం ఉండాలి. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, ఉజ్వలమైన భవిష్యత్ నిర్మిచ్చుకుందాం అని పిలుపునిచ్చారు. వరంగల్ కు గొప్ప చరిత్ర ఉందని,రాణీ రుద్రమదేవి,సమ్మక్క సారక్క వారసులం అని గుర్తు చేశారు. కాకతీయులు 200 ఏండ్ల పాలనా చేసిన చరిత్ర కలిగిన ఘనత వరంగల్ కు ఉంది. సమాజం కలిసి ముందుకు వస్తేనే మత్తు పదార్థాల సమస్యను అరికట్టగలమని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఆనారోగ్య సమస్యలు,కుటుంబాలపై పడి ప్రతికూల ప్రభావం ఉంటుంది అన్నారు. అనంతరం పింగిలి డిగ్రీ కాలేజీలలో నిర్వహించిన నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్‌పై ప్రత్యేక అధికారి గిరిధర్ ఐ పి ఎస్ ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...మీ అందరిని కలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. యువతే సమాజానికి భవిష్యత్తు అని ప్రతి ఒక్కరు మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. అయితే ఈ లక్ష్యాలను నాశనం చేసే ఒక పెద్ద ప్రమాదం మారకద్రవ్యాలు (డ్రగ్స్). డ్రగ్స్ మొదట్లో సరదాగా లేదా ఒత్తిడి తగ్గించుకోవడానికి తీసుకుంటారు అని కొందరు భావిస్తారు. కానీ ఒక్కసారి అలవాటు పడితే అది శరీరాన్ని,మనసును, కుటుంబాన్నీ,భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు,మానసిక సమస్యలు,చదువులో వెనుకబడటం వంటి అనేక సమస్యలు వస్తాయన్నారు. అంతేకాకుండా డ్రగ్స్ వాడకం చట్ట విరుద్ధం అని,డ్రగ్స్‌కు సంబంధించి ఎవరైనా పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులారా జీవితంలో విజయాన్ని సాధించాలంటే కష్టపడి చదవడం,మంచి లక్ష్యాలు పెట్టుకోవడం,మంచి స్నేహితులను ఎంచుకోవడం చాలా అవసరం ఎవరు డ్రగ్స్ తీసుకోవాలని ప్రలోభపెట్టినా ధైర్యంగా "లేదు" అని చెప్పండి. మీ స్నేహితుల్లో లేదా పరిసరాల్లో ఎవరికైనా డ్రగ్స్ అలవాటు ఉందని గమనిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వండి. అది వారి జీవితాన్ని కాపాడినట్టే అవుతుంది. మీరు ఆరోగ్యంగా మంచి మార్గంలో ముందుకు సాగితేనే కుటుంబం,సమాజం,దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే డ్రగ్స్ అనే ప్రమాదం నుండి దూరంగా ఉండండి. మీ కలలను సాధించడానికి కృషి చేయండి అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన కాలేజీ యాజమాన్యానికి,పాల్గొన్న ప్రతి విద్యార్థికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి డిగ్రీ కళాశాల చైర్మన్,ప్రిన్సిపల్ అలాగే హనుమకొండ ఏసీపీ నరసింహారావు,సుబేదారి ఇన్స్పెక్టర్ ఏం రంజిత్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, మహేందర్ రెడ్డి,ఫణి,సోనీ లు పాల్గొన్నారు.




## దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం గంగ దేవి తండా లో దుర్గమ్మ బోనాల సందర్భంగా విచ్చేసి ఆలయం ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్,సర్పంచ్ జాటోత్ కవిత –అఖిల్ మాజీ సర్పంచ్ లు జాటోత్ హటియా నాయక్ వంగాల బాబు బండారు సత్యం, వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించాలి



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 11:** ఇంటింటా సిపిఎం కార్యక్రమాన్ని మంగళవారం రోజున పద్మశాలి కాలనీలో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరతను నివారించేందుకు. పద్మశాలి కాలనీలో నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించాలి. జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా చేనేత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి. నీ వారు డిమాండ్ చేశారు ఈనెల 16.వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల స్థాయి పెంచాలని నీ రవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నామని దీనికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని దీక్షలో పాల్గొనాలని .40 కోట్లు నిధులు కేటాయించి .హాస్పటల్ పక్క భవనాలు నిర్మించాలని వైద్య సేవలు మెరుగుపరచాలని వారు కోరారు సిపిఐఎం పట్టణ కార్యదర్శి లెనిన్ మండల కమిటీ సభ్యులు భావడ్లపెల్లి బాలరాజు గోరిగే సోములు కార్మిక సంఘ నాయకులు పల్లె సత్యం సబ్ శాఖ కార్యదర్శి గంజి అశోక్ కడారి రాములు అప్పం సంతోష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు


## అప్పుల బాధతో వ్యక్తి మృతి



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 11:** వెల్లంకి గ్రామానికి చెందినా మిర్యాల అంజలి తన భర్త మిర్యాల బాలరాజు వయస్సు 39 సంవత్సరాలు అను అతను చేనేత పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. చేనేత పని గురించి 5 సంవత్సరాల క్రితం భోనగిరి లోని 5 స్టార్ ఫైనాన్స్ కంపని లో మూడు లక్షల యాభై వేల రూపాయలను డబ్బులు అప్పు తీసుకున్నాడు. అట్టి అప్పుకు ప్రతి నెల ఈఎంఐ లు కట్టినాడు. గత రెండు నెలల నుండి నేత పని నడవక పోవడం తో ఈఎంఐ లు కట్టలేక పోయినాడు. దాంతో మనస్తాపానికి గురై ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయం లో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి చని పోయినాడు అని పిర్యాదు రాగా కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము. ఇట్లు డి నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 11:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగినది విద్యార్థులు వారు ఒక్కరోజు వివిధ శాఖల అధికారుల పేరుతో విధులు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎన్జీవో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదేవి పాల్గొని కేక్ కట్ చేసి మహిళల తో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు శక్తి స్వరూపణిలు వారి శక్తినశీతయు కూడగట్టుకుని కుటుంబ వ్యవస్థను మరియు ఉద్యోగ బాధ్యతలను సమపాలాలుగా చూస్తూ నిర్వర్తించే బాధ్యతమైన శక్తి స్వరూపిణిగా మహిళ ఎదగాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలు గివ్ టు గివ్ అనే కాన్సెప్ట్ దృష్టిలో ఉంచుకొని జిల్లా అభివృద్ధిలో కూడా భాగమవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఈరోజు కోడలు రేపటి అత్త అనే కాన్సెప్ట్ తో మహిళల పట్ల మహిళలకు ఒక మంచి అభిప్రాయంతో కుటుంబం బాగుంటే ఆ కుటుంబం మరి కొన్ని కుటుంబాలకు నిదర్శనంగా మారుతుందని మారుతున్న సమాజ మార్పుల దృశ్య ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకుంటూ ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రపంచంలో ఎవరికైనా శత్రువులు ఉంటారు కానీ అమ్మకు మాత్రం ఉండరు అది అమ్మ గొప్పతనం అని అమ్మ అంటే మహిళ మహిళలకు అంతటి ఓర్పు సహనంగా ఉంటారని ఈ సందర్భంగా వారు మహిళ యొక్క గొప్పతనాన్ని వర్ణించారు. మహిళా దేంట్లో తక్కువ కాదని నిరూపించుటలో వరంగల్ జిల్లా ముందు వరుసలో ఉందని కార్యదీక్షత తో అహర్నిశలు జిల్లా అభివృద్ధిలో భాగం అవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు పురుషులు మధ్య భేదాభిప్రాయాలను సృష్టించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎక్కువ ఉంటుందని అలా పిల్లలను పెంపకంలో ఎలాంటి తారతమ్యా భేదాలు లేకుండా పెంచాలని వారు మహిళలకు హితబోధ చేశారు. మహిళలు పనిచేసే చోట వేధింపులకు మరి ఏ ఇతర సమస్యలకు లోన్ అవ్వకుండా ఉండేందుకు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరికి ఆ కమిటీ ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందని ఈ కమిటీలు ప్రతి ఆఫీసులోనూ ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఏదైనా అడిగితే తప్ప సమస్య పరిష్కారం అవ్వదు మన భద్రతకు ప్రభుత్వం అన్నివేళలా సపోర్టుగా ఉంటుందని వారు అన్నారు. మహిళలకు విధి నిర్వహణలో భాగంగా వాష్ రూమ్ లు ఉండేలా చూడాలని అది వాళ్లకు చాలా అవసరం అని టీఎన్జీవో ప్రెసిడెంట్ రామ్ కిషన్ కు గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్ మాట్లాడుతూ...మహిళా ఉద్యోగులను గౌరవించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి మహిళా ఉద్యోగిని సన్మానిస్తూ వారికి ఉద్యోగంలో ఒత్తిడికి గురికాకుండా మానసిక ఆహ్లాదం కోసం క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి ఆర్డీవో సుమ, ప్రముఖ కార్డియాలజీ డాక్టర్ మమతా రెడ్డి ఏపీఆర్ఓ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానంద సహాఅధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు బత్తిని రమాదేవి, గద్దల రాజు, సహాయ కార్యదర్శులు శ్రీజ్యోతి, సునితానాయర్, రజిత, పద్మ, మానస, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మేఘన, రాజేశ్వరి, కృష్ణవేణి, ఇందిరా, రేఖ అనితా కుమారి, టి యన్ జీ ఓ సిటీ అధ్యక్షులు శంకేషి రాజేశ్, సంగెం యూనిట్ అధ్యక్షులు, కిరణ్ కుమార్, కార్యదర్శి శ్యామ్, వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి రవికుమార్, రూరల్ యూనిట్ అధ్యక్షులు ఆనందరావు కార్యదర్శి, జోసెఫ్, రంజిత్, సతీష్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అందరూ ఉద్యోగినిలను సన్మానించారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మంజూరులో నాయిని రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ...నగరంలో అండర్ గ్రైండ్ డ్రైనేజ్ వరంగల్ ప్రజల 35 సంవత్సరాల చిరకాల వాంచ అన్నారు. వరంగల్ మహానగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మంజూరులో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాత్ర కీలకమని, అదేవిధంగా 5,257 కోట్ల నిధులు కెటాయింపులు, ప్రభుత్వ పరిపాలన అనుమతులు జారీ చేయడం, రెండు నెలల లోనే పనులు మొదలు పెట్టుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునాది వేయుటకు నాయిని రాజేందర్ రెడ్డి కృషి చేయడం అమోగం, అభినందనీయమని అన్నారు. హన్మకొండ, ఖాజిపేట, వరంగల్ నగరాభివృద్ధికి తనదైన ప్రత్యేక విజన్ తో పనిచేయడాన్ని వరంగల్ నగర ప్రజలు జీవితంలో నాయిని రాజేందర్‌రెడ్డిని మరచి పోలేరని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు.

# తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత సావిత్రి పూలే

- ఆమె ఆశయ అడుగుజాడల్లో కొనసాగుతాం
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి పూలే వర్ధంతి వేడుకలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకాష్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూడ భారత తొలి మహిళా గురువుగా పేరుగాంచిన సావిత్రి పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని అన్నారు. మహిళలు చదువుకోవడం కూడా నిషేధంగా ఉన్న కాలంలో బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి సమాజంలో విద్యా వెలుగులు నింపిన గొప్ప సంస్కర్తగా నిలిచారని తెలిపారు. దళితులు, అణగారిన వర్గాలకు విద్య మరియు సమాన హక్కులు కల్పించేందుకు ఆమె జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, విధవల సంక్షేమం, కుల వివక్ష నిర్మూలన కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహిళా విద్య, సామాజిక సమానత్వం, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అమెరికా ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపివేయాలి**

**భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఎస్ కే యం ఆధ్వర్యంలో అమెరికా ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. గత 11 రోజులుగా నిరాధారమైనటువంటి ఆరోపణలతో ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని భారత అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కె ఎం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు అమెరికా ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను రైతు సంఘాల నాయకులు తగలబెట్టారు. ఈ సందర్భంగా యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న హంతక దాడులను వెంటనే నిలిపివేయాలని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని మొదలగు నినాదాలు చేశారు. అనంతరం ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు ఇసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ లు మాట్లాడుతూ...అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడి చేసి మొత్తం ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయని వారు విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలతో ఇరాన్ అధిపతి అయితుల్ల ఖమేని తో పాటు నేటికీ 1000 కి పైగా ప్రజలను ఈ దేశాలు చంపివేశాయని వారు అన్నారు. పాఠశాలలు ఆసుపత్రులపై బాంబుల దాడి చేశారని వారు గుర్తు చేశారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి ఇలాంటి దారుణాలకు చేస్తున్నదని పెట్రో డాలర్ ఆధిపత్య ఆర్థిక నియంత్రణ కోసం కోసమే యుద్ధాలు చేస్తున్నదని వారు ఆరోపించారు. ప్రపంచ శాంతికి శ్రామిక ప్రజలకు అమెరికా అతి పెద్ద శత్రువు అని వారన్నారు. గత ఫిబ్రవరి 6వ తేదీన భారత అమెరికా స్వేచ్ఛ వాణిజ్య మధ్యంతర ఒప్పందం దేశ ప్రజల ప్రయోజనాలకు అనుకూలంగా కాక కార్పొరేట్ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని దీనివల్ల కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలని వారు కోరారు. అమెరికా నుండి దిగుమతి చేసుకున్న సరుకులపై సుంఖాలు తగ్గించడం అధిక సంఖ్యలో సబ్సిడీలు ఇవ్వడం వ్యవసాయ ఉత్పత్తులు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు భారత మార్కెట్లోకి ప్రవేశించడం అనుమతిస్తున్నదని దీనివల్ల ఇది రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం దివాలా తీయించడమేనని వారన్నారు. అలాగే నేటి పార్లమెంటు సమావేశాల్లో విద్యుత్ సవరణ బిల్లు విత్తన బిల్లు భీమా రంగం ప్రైవేటీకరణ మొదలగు ప్రజా వ్యతిరేక బిల్లులు మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్నదన్నారు. అమెరికాకు మోడీ ప్రభుత్వ లొంగుబాటుకు వ్యతిరేకంగా పోరాడాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం కన్వీనర్ సుధమల్ల భాస్కర్ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అక్కపెల్లి సుధాకర్ మైదంపాని పెద్దింటి కొమ్మాలు ఎండి అక్బర్ అప్పనాపురం నరసయ్య లతోపాటు పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మత్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొడుతున్న ఎండలకు మరింత అప్రమత్తంగా ఉండాలి

- ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి
- మోత్కుల గూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ సూచన




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** వేసవికాలం ప్రారంభం కావడంతో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని మోత్కూలగూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ సూచించారు. ఇటీవల ప్రాంతంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని చెప్పారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో బయటికి రావడం మానుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ఆ సమయంలో ఇంటి బయట ఎక్కువసేపు ఉండకూడదని సూచించారు. వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని అన్ని అన్నారు. తరచూ నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా జాగ్రత్తలు పాటిస్తే ఎండ ప్రభావం నుంచి కొంతమేర రక్షణ పొందవచ్చని సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిదంగా అవసరమైన సందర్భాల్లో వైద్య సలహాలు తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని గ్రామ ప్రజలకు సూచించారు.

# రాష్ట్ర విద్యాభివృద్ధికి గుర్తింపు పొందిన పాఠశాలల కృషి

- తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధిలో ట్రస్మా కృషి విశేషమైనదని రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రెడ్డి




**తొలి అక్షరం/వలిగొండ, మార్చి10:** మంగళవారం స్థానిక వడపర్తి గ్రామ పరిధిలో ఉన్న ఎస్ఆర్ పాఠశాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాల విద్యలో 65 లక్షల విద్యార్థులకు గాను 35 లక్షల మంది విద్యార్థులను గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు తక్కువ ఫీజుతో విద్యా సేవ చేస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్ టాక్స్, ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్, అన్ని రకాల టాక్సు కడుతూ అటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సహకరిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా అధ్యక్షులు పాలకూర్లవెంకటేశం గౌడ్ కార్యదర్శి శ్రీ రామ్ గౌరవ సలహాదారులు డాక్టర్ మెరుగు మధు, సోమిరెడ్డి, వంగూరు పాండు, తుంగతుర్తి రంగారావు, చిన్నప్ప మల్లికార్జున్, యాదయ్య, చారి కృష్ణారావు, మంజుల భాగ్యలక్ష్మి శ్రీశైలం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే వర్ధంతి

**తొలి అక్షరం/వలిగొండ, మార్చ్ 10:** వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి వర్ధంతి ఘనంగా బీసీ సంఘం సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు సాయిని మాట్లాడుతూ భారత దేశ సామాజిక సంస్కరణల చరిత్రలో గొప్ప స్థానం సంపాదించిన మహనీయురాలు సావిత్రి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది ప్రతి సంవత్సరం మార్చి 10న ఆమె వర్ధంతిని దేశవ్యాప్తంగా ఘనంగా స్మరించుకుంటారు 18 31 జనవరి 3 న మహారాష్ట్రలోని నయ గావ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జన్మించారు ఆ కాలంలో మహిళలకు చదువు అనేది చాలా అరుదైన విషయం కానీ ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఆమె విద్యను అభ్యసించి సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసింది 1848లో పూణేలో బాలికలకోసంభారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించడం ఆమె గొప్ప సేవగా గుర్తింపు పొందింది సావిత్రిబాయి పూలే కేవలం ఉపాధ్యాయురాలే కాకుండా మహిళల హక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహనీయురాలు సమాజంలో ఉన్న అంధ విశ్వాసాలు కుల వివక్ష లింగ అసమానతలను వ్యతిరేకిస్తూ ఆమె ఎన్నో ఉద్యమాలు చేసింది బాల్య వివాహాలు ప్రతి వ్యవస్థ వంటి చెడు ఆచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుడు శీలం స్వామి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ రైతు సంఘం నాయకులు యాస రంగారెడ్డి కామ్రేడ్ కొండూరు సత్తయ్య (అలియాస్) చంటి, మస్కు నరసింహ బీఎస్పీ జిల్లా నాయకులు పాలేర్ల నరేష్ బీసీ నాయకులు మెరుగు వెంకటేశం దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న - పల్లె ప్రగతి పనులు

**సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 99 రోజుల ప్రణాళిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** ఫరూక్ నగర్ మండలం గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా పాలన 99 రోజుల పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా నాగర్ల గడ్డ తండా లోని అంగన్వాడీ కేంద్రాన్నీ పరిశీలించి అంగన్వాడీ సమస్యల గురించి తెలుసుకొని నర్సరీ పనులను గురించి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉప సర్పంచ్ రాజు పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వార్డు సభ్యులు రాజు సరిత కిషన్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ మహిళలు, యువకులు మరియు తది తరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా మార్మోగబోయే ఇనుగుర్తి గళం..!

**● దూరదర్శన్ జానపదం ఆటపాట వేదికపై నాగెల్లి మురళి ● తెలంగాణ పల్లె జానపదాన్ని కోట్లాది ప్రేక్షకులకు వినిపించనున్న ఇనుగుర్తి మండల గాయకుడు**




**తొలి అక్షరం/ఇనుగుర్తి 10:** ఇనుగుర్తి గ్రామానికి చెందిన మురళి దేశవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించే దూరదర్శన్ టీవీలో ప్రసారమయ్యే ప్రముఖ జానపద వినోద కార్యక్రమం లి"జానపదం ఆటపాట సీజన్ 3"లిలో ఇనుగుర్తి మండలానికి చెందిన ప్రజాగాయకుడు నాగెల్లి మురళి పాల్గొని జానపద గీతాలను ఆలపించనున్నాడు.తెలంగాణ పల్లెల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద గీతాలను తన మధుర స్వరంతో దేశవ్యాప్తంగా వినిపించే అరుదైన అవకాశాన్ని మురళి సొంతం చేసుకున్నాడు. చిన్న గ్రామం నుంచి జాతీయ స్థాయి వేదికపై నిలబడి జానపద గానాన్ని వినిపించబోతుండటంతో ఇనుగుర్తి మండల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా నాగెల్లి మురళి మాట్లాడుతూ, "పల్లెల్లో పుట్టిన జానపద గీతాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం. దూరదర్శన్ వేదికపై వాటిని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉంది. తెలంగాణ జానపద సంపదను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తాను" అని పేర్కొన్నాడు.ఇనుగుర్తి గ్రామానికి చెందిన ప్రజాగాయకుడు దేశవ్యాప్తంగా ప్రసారమయ్యే దూరదర్శన్ వేదికపై తన ప్రతిభను చాటుకోవడం స్థానిక ప్రజలకు గర్వకారణంగా మారింది. జానపద గీతాల ద్వారా తెలంగాణ పల్లె సంస్కృతిని దేశానికి పరిచయం చేయనున్న మురళి ప్రతిభకు పలువురు కళాభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## బస్వాపురం ప్రాజెక్టును బీఆర్ఎస్ పట్టించుకోలేదు

**● దశాబ్దం తర్వాత బస్వాపురం రిజర్వాయర్ నుంచి నీరు విడుదల**



**తొలి అక్షరం :వలిగొండ, మార్చ్, 10:** రిజర్వాయర్ నీటితో నిండనున్న భువనగిరి, వలిగొండ మండలాల్లోని చెరువులు. పైల్వాన్ పురం లోని కి చెరువును నింపారు.రైతులు సంతోషం తో mla కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి పాలాభిషేకం చేసారు, అలాగే వలిగొండ, చెరువు ని కూడా నింపాలని ప్రజలు ఎన్నో ఏండ్లు కోరిక నెరవేరాలని ఆశా, ఈ కార్యక్రమంలొ నాయకులు ప్రజలు కార్యకర్తలు పాలుగోన్నారు.

## పరిశుభ్రత ప్రగతికి నిలయం: గంగన్నగూడ సర్పంచ్ విక్రమ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** ప్రగతి ప్రణాళికలో భాగంగా గంగన్నగూడ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గంగన్నగూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల పారిశుధ్యం ద్వారానే ప్రగతి సాధన జరుగుతుందని అన్నారు. పట్టణాలకు పల్లెలు పట్టుకొమ్మలు అలాంటి పట్టుకొమ్మలైన గ్రామాలు ప్రగతిశీలకంగా ముందుకు వెళ్లాలని పారిశుధ్య ప్రగతి సాధన ప్రాథమికమని అన్నారు.

## సమాజంలో అందరూ సోదరభావంతో ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి జన చైతన్య ప్రెసిడెంట్ మహాలక్ష్మి కాంప్లెక్స్ లో ఇఫ్తార్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఇంద్రారెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు.పవిత్రం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసం విరామణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నయీం ఉద్దీన్, నజీర్, సదావుద్దీన్, ఇర్ఫాన్, గోపాల్, తోట వెంకటేష్ , ముస్లిం మత పెద్దలు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పరిగడ్డలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభం

**ఉప్పరిగడ్డలో నూతన పంచాయతీ భవనం.. సర్పంచ్ చందు నాయక్ ప్రారంభం**

**ఎమ్మెల్యే శంకర్ సహకారంతో 20 లక్షల పంచాయతీ భవనం.. గ్రామస్తుల సంతోషం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ భవనం ఎట్టకేలకు ప్రారంభం అయ్యింది. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామం లో సర్పంచ్ చందు నాయక్ అధ్యర్యంలో నేడు గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి.




20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం జరుగుతుందని సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన గ్రామపంచాయతీ కి కావాల్సిన సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, విధి లైట్ల పనులకు నిధులు ఇస్తానని తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శ్రీలత తిరుపతి, గ్రామ పెద్దలు తదితరులు హాజరై సర్పంచ్ చందు నాయక్ ను కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు

**సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం: బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను ఆధ్వర్యంలో భారత తొలి మహిళా గురువు సావిత్రి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత తొలి మహిళా గురువు సావిత్రి భాయి పూలే సమాజంలో ఉన్న అన్యాయాలపై ధైర్యంగా పోరాడారు. మహిళలకు చదువు అందని కాలంలో బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి మహిళా విద్యకు పునాది వేశారు.దళితులు, అణగారిన వర్గాలకు విద్య మరియు సమాన హక్కులు కల్పించాలని కృషి చేశారు.అదేవిధంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ బాలికలు చదువుకుని ఎదగాలని ప్రచారం చేశారు. విధవలకు సమాజంలో గౌరవం కల్పించాలని, వారికి తిరిగి



జీవితం ప్రారంభించే అవకాశాలు ఉండాలని కృషి చేశారు. కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజం కోసం సేవలు అందించారు.భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు ఆమె చేసిన సేవలు అమూల్యమని అన్నారు.మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.యువత ఆమె ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.నేటి సమాజం సావిత్రి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మహిళా విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించడం, కుల వివక్షను తొలగించడం, సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయడం వంటి అంశాల్లో ముందుకు సాగాలి. మహిళలు చదువుకుని స్వావలంబన సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి. అలాగే సమాజంలో ఉన్న అసమానతలను తొలగిస్తూ అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదా శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యుడు చెన్న బాలరాజ్, చౌదర్ గూడా మండల ప్రధాన కార్యదర్శి కే సంధ్య, యాదయ్య, వరుణ్, అర్జున్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్'

**● సైద్ధాంతిక శిక్షణతోనే పార్టీ బలోపేతం: భాగాల నవీన్ రెడ్డి**






**తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 10 :** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ, నీతి, నిజాయితీ మరియు కార్యకర్తల త్యాగాల పునాదులపై నిర్మితమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో బీజేపీ పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రమశిక్షణే బీజేపీకి శ్రీరామరక్ష అని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్టీ అధికారంలో ఉండటానికి కార్యకర్తల నిబద్ధతే కారణమని తెలిపారు. పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో శిక్షణ తరగతులు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం దిశగా వ్యూహరచన చేస్తూ, కార్యకర్తలను సమాయత్తం చేయడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి మాట్లాడుతూ శిక్షణ తరగతుల ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి కార్యకర్తకు పార్టీ నేపథ్యం, సిద్ధాంతాలు, దేశం పట్ల ఉండాల్సిన బాధ్యతపై అవగాహన కల్పిస్తున్నాం. రాబోయే ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అవసరమైన వ్యూహరచనపై చర్చించడం జరిగింది. రాజకీయాల్లో ప్రత్యర్థులను ఎదుర్కోవడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా పోరాడాలనే దానిపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆరు వేర్వేరు సెషన్లలో నిపుణులైన శిక్షకుల ద్వారా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, పల్లె కుమార్, మండల ప్రశిక్షక్ కో-కన్వీనర్ బొమ్మరబోయిన సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్ గౌడ్, ఇతర నాయకులు రాపోల్ అన్వేష్, జాటోత్ వెంకన్న, బానోతు బాలు, పెద్ద వంగర సోషల్ మీడియా ఇంచార్జ్ బతోజు సాయి ప్రసన్న చారి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల కోసం అక్షర యజ్ఞం..



**సావిత్రిబాయి పూలే సేవలు అజరామరం..**

**షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ "అగ్గనూరు బస్వం.."**

**ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎప్పటికీ - జేసీ చైర్మన్ జనార్ధన్**

**సంఘసంస్కర్తగా ఆమె సేవలు చిరస్మరణీయం - మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్**

**షాద్‌నగర్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతికి నేతలు, ప్రజాసంఘాల ఘన నివాళులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** అణగారిన వర్గాల కోసం అక్షరాయజ్ఞం చేసి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర సావిత్రిబాయి పూలేదని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ (బస్వం) అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఆదర్శవంతంగా అడుగులు ముందుకు వేసి నేటి ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శకంగా నిలిచారని ప్రశంసించారు. జేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ తన భర్త జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను పరిచయం చేసిన మహోన్నత మహిళ అని ఆమెను ప్రశంసించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా, సంఘసంస్కర్తగా ఆనాటి బాలికలకు, అణగారిన వర్గాలకు ఆమె చేసిన సేవలు అపూర్వమని కొనియాడారు. గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాలరాజు గౌడ్, పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, హెల్త్ అండ్ ఎడ్యుకేటెడ్ అధికారి శ్రీనివాస్, అర్జున్, రవీంద్రనాథ్, సురేష్, రామారావు, కృష్ణయ్య, రాము గౌర్ల, రఘు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, కళ్యాణ్ కార్ దిలీప్, మంచిరేవుల అశోక్, సీతారాం, అనసూయ, గంగమోని సత్తయ్య, ఓరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

**ఎంపికైన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి**

**బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్**

**మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్ష**

**ఈ ధర్నాను జయ ప్రదం చేయాలని ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పిలుపు**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచాలని,ఎంపికైన లబ్ధిదారులకు సహాయ పరికరాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ...మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు.వారి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఈ నెల 13న హైదరాబాద్‌లో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచుతామని, చేయూత పెన్షన్‌ను రూ.2016 నుంచి రూ.4000లకు పెంచి 2023 డిసెంబర్ నుంచే అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.2023 అక్టోబర్ నాటికి రాష్ట్రంలో 44,49,767 మందికి పెన్షన్లు అందుతుండగా, 2026 జనవరి నాటికి 42,80,129 మందికి మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ 27 నెలల్లో మొత్తం 1,69,638 మంది పెన్షన్లు రద్దు చేయబడినట్లు చెప్పారు. వికలాంగుల పెన్షన్ల విషయంలో కూడా 2023 అక్టోబర్‌లో 5,14,422 మంది లబ్ధిదారులు ఉండగా, 2026 జనవరి నాటికి 4,84,850 మందికి మాత్రమే పెన్షన్ అందుతోందని, అంటే 29,572 మంది వికలాంగుల పెన్షన్లు రద్దు చేయబడినట్లు పేర్కొన్నారు.చేయూత పెన్షన్ల కోసం ప్రతి నెల రూ.994.50 కోట్లు అవసరమని తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.14,628.91 కోట్లు కేటాయించినప్పటికీ అందులో రూ.10,514.32 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు పేర్కొన్నారు.కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయకపోవడం ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని విమర్శించారు.2026-27 బడ్జెట్‌లో పెన్షన్ల పెంపుకు అవసరమైన నిధులు కేటాయించాలని, వికలాంగుల సంక్షేమానికి కనీసం 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయూత పెన్షన్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తు చేసుకుని 26 నెలలుగా ఎదురు చూస్తున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు చేయలేదని తెలిపారు.పెన్షన్లు పెంచేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం, ఇతర కార్యక్రమాలకు భారీ మొత్తాలు ప్రకటించడం సరైన విధానం కాదని విమర్శించారు.



ప్రజా పాలన అంటే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తరువాత వాటిని అమలు చేయకపోవడమా అని ప్రశ్నించారు.అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో సహాయ పరికరాల కోసం 15 వేల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటికీ పరికరాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేశామని ప్రకటించినప్పటికీ లబ్ధిదారులకు పరికరాలు అందకపోవడం విచారకరమన్నారు.పరికరాల కోసం ఎంపికైన వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు.మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 13న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగులతో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యలు



**తొలి అక్షరం/ములుగు జిల్లా , మార్చి 10:** ములుగు జిల్లా ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య పర్యవేక్షణలో 4వ వార్డు మెంబర్ ఏంపెల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామంలో దోమల మందు పిచికారీ (ఫాగింగ్) కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు రాకుండా ఉండేందుకు గ్రామంలోని వీధులు, కాలనీలు, డ్రైనేజీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ బట్టు మానస, గోపి, 10వ వార్డు మెంబర్ గంప సాయికిరణ్, అలాగే గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

# ములుగు జిల్లా ప్రజల సమస్యలపై తీన్మార్ మల్లన్నతో చర్చ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్....

**• "ప్రజల సమస్యలే మా అజెండా..**



**తొలి అక్షరం/మల్లంపల్లి మార్చి 10:** ములుగు జిల్లాలోని పలు ప్రజా సమస్యలను తీన్మార్ మల్లన్న గారికి వివరించాం.ప్రజల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధం.ప్రజల కోసం మా పోరాటం ఎప్పటికీ ఆగదు. ములుగు జిల్లాలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీన్మార్ మల్లన్న గారికి వివరించి చర్చించడం జరిగినట్లు బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు .ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం బీసీ జేఏసీ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీసీ జేఏసీ తరఫున పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే మరింత బలమైన ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి

**• తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.. • ఎం శ్రీను దేవుని బండ తండ సిపిఐ పార్టీ సర్పంచ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి10:** దేవుని బండ తండా గ్రామపంచాయతీలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దేవుని బండ తండా సర్పంచ్ ఎం శ్రీను మాట్లాడుతూ అవమానాలను ధిక్కరించిఅణగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించినభారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, విద్య క్రాంతి రేఖసావిత్రిబాయి పూలే కు విప్లవ జోహార్లు.ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా బ్రాహ్మణీయ కులతత్వ సంస్కృతి మత వ్యవస్థల పై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీ బాయి..!!సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజన్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురాలు ..!!మహిళ హక్కులే మానవ హక్కులని నినదించి దాడులు,వివక్షతను, అవమానాలు,అడ్డంకులు, అనేక అవరోధాలను సైతం ఎదుర్కొంటు సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు సావిత్రి భాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం - సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన త్యాగం, నడిపిన పోరాటం చారిత్రాత్మకం..స్త్రీ జాతి ఆణిముత్యం కరుడుగట్టిన బ్రాహ్మణిజం కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహా సంకల్పి మాతృమూర్తి...స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు ప్రసాదించిన మానవి సావిత్రిబాయి.దేవుని బండ తండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ గ్రామ సెక్రెటరీ గీతా గారు వార్డు సభ్యులు మారు వాలి గ్రామ పెద్దలు బాదావత్ శంకర్ లక్ష్మణ్ గ్రామ అంగన్వాడీ టీచర్ సుమతి మరియు గ్రామ యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీ వాసుల వినతి



**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 10:** గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీ ఫేజ్ త్రీలో అభివృద్ధి పనులను చేపట్టాలని జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మాండభేరి గోపరాజు ఆధ్వర్యంలో కాలనీ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడో కాలనీ ఏర్పడినప్పుడు వేసిన కరెంట్ స్తంభాలు మార్చాలనీ కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రమాదకరంగా ఉన్న ఐరన్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను వేయాలని డీఈ యాదగిరిని ఫోన్ లో ఆదేశించారు. నిర్ణీత వాటర్ సరఫరాకు, అదనపు సరఫరా మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థను దశలవారీగా మెరుగుపరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కాలనీ అతర్గత రహదారులు, శానిటేషన్, వీధి దీపాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఎం. వేణుగోపాల్, ప్రభాకర్, హనుమంతరావు, పెద్దిరాజు, సైదారెడ్డి,పద్మనాభరెడ్డి ఉన్నారు.



# ఆధునిక ఫీచర్లతో 'నిసాన్ గ్రావైట్' కారు విడుదల





**- 7 సీట్లతో కుటుంబానికి సరైన కారు**

**- తక్కువ ధరతో ఖమ్మం మార్కెట్‌లోకి నూతన 'నిసాన్ గ్రావైట్'**

**- పెట్రోల్, సి.ఎన్.జి, మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో లభ్యం**

**- ఉగాది వరకు స్పెషల్ డిస్కౌంట్**

**- ఖమ్మం ట్రాన్స్ పోర్ట్ వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్**

**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 10:** తక్కువ ధర, ఆధునిక ఫీచర్లతో, 7 సీట్లతో కుటుంబానికి సరైన నూతన 'నిసాన్ గ్రావైట్' కారు ఖమ్మం మార్కెట్ లోకి విడుదలైందని ఈ అవకాశాన్ని కార్ల ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ట్రాన్స్ పోర్ట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ లు అన్నారు. ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద మంగళవారం ఖమ్మం మార్కెట్ లోకి డీలర్ వివిసి మోటార్స్ ద్వారా 'నిసాన్ గ్రావైట్ 7 సీటర్' కారు ను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాసరావు, వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ ల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నిసాన్ కంపెనీ తక్కువ ధరకు అద్భుతమైన ఫీచర్స్ తో 'నిసాన్ గ్రావైట్ 7 సీటర్' కార్ ను లాంచ్ చేయడం జరిగింది. ఇది కార్ల ప్రియులకు మంచి అవకాశమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే సమాజానికి మీరు ఎంతో సేవ చేసినట్లే నని అన్నారు. కారు నడిపేటపుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, పరిమతమైన వేగంతోనే నడపాలని అన్నారు. అదేవిధంగా వివిసి మోటార్స్ అధినేత వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... నూతనంగా విడుదలైన నిసాన్ గ్రావైట్ 7 సీటర్..
పెట్రోల్, సి.ఎన్.జి, మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో లభ్యమవుతుంది అని అన్నారు. 1 లీటర్ ఇంజిన్ తో సుమారుగా 19 కి.మీ పైగా మైలేజ్ ఇస్తుంది అని అన్నారు. 7 సీటర్ కెపాసిటీ గల 'నిసాన్ గ్రావైట్' ఫామిలీకి ఎంతో విశాలంగా, 8 అంగుళాల టచ్ స్క్రీన్, వైర్ లెస్ ఛార్జ్, వెనుక సీట్ వారి కోసం ఏసీ వెంట్స్ తో లభ్యమవుతుందన్నారు. ముఖ్యంగా 6 ఎయిర్ బ్యాగ్స్ తో, రియర్ కెమెరా తో, 10 సంవత్సరాల వారంటీ, 2 లక్షల కిలోమీటర్ల వరకు ఆప్షన్ తో ఎక్స్ షోరూం ధర రూ. 5.65 లక్షలకే నిసాన్ గ్రావైట్ 7 సీటర్ మార్కెట్ లోకి తీసుకు రావడం నిస్సాన్ వారికే సాధ్యం అని అన్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భముగా ఉగాది వరకు సర్వీస్ లో స్పెషల్ డిస్కౌంట్ ను ఇస్తున్నామని అన్నారు.